ప్రజాశక్తి
మంగళవారం 7 అక్టోబరు, 2025
5
శ్రీకాకుళం

స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్న వారితో కలెక్టర్, ఎమ్మెల్యేలు

అమాత్యుల ఆత్రుత

- రైతుల బహిష్కరణతో టిడిపి కార్యకర్తలతో సదస్సు
- సందేహాలు అడిగితే అదే సమ్మతిగా చిత్రీకరణ
- బాబాయ్, అబ్బాయ్‌ల తీరుపై ప్రజల మండిపాటు
- ఎస్‌పి బెదిరింపులపై స్థానికుల్లో ఆగ్రహం

మందస కార్గో ఎయిర్‌పోర్టుపై ప్రజలు వద్దని వ్యతిరేకిస్తున్నా, మొండిగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుగా ప్రభుత్వం కనిపిస్తోంది. పలాసలో ఈనెల ఐదో తేదీన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన నిర్వహించిన ఎయిర్‌పోర్టు అవగాహన సదస్సును ప్రభావిత గ్రామాల ప్రజలు, రైతులు బహిష్కరించిన విషయం తెలిసిందే. రైతులు రారని ముందుగానే గ్రహించిన ప్రభుత్వం, టిడిపి నేతలు... కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఏది చెప్తే దానికి తలూపే వీర తెలుగు తమ్ముళ్లతో అంతా సై అనిపించేందుకు ప్రయత్నించారు. వారు సందేహాలు అడిగితే అంతా సమ్మతి తెలిపినట్లుగా ప్రకటించి స్వీయ సంతృప్తి చెందిపోయారు. ఇరువురు మంత్రుల తీరుపై ప్రభావిత గ్రామాల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండడంతో స్వయంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రంగంలోకి దిగారు. మందస ఎయిర్‌పోర్టు నిర్మాణంపై రైతులను ఎలాగైనా ఒప్పించి పని చక్కదిద్దుకోవాలని నిర్ణయించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంపై అసలు కేడర్‌లోనే అనేక రకాల అనుమానాలు ఉన్నట్లు గుర్తించారు. ముందు వారికి బ్రెయిన్ వాష్ చేస్తే పని తేలికవుతుందని భావించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే రైతుల పేరుతో కార్యకర్తలను పలాసలో అవగాహన సదస్సుకు తరలించినట్లు తెలిసింది. వారిని ఒప్పించి సిద్ధం చేస్తే, గ్రామాల్లోకి వెళ్లి మిగిలిన రైతులతో అంగీకరింపజేయడం సులువవుతుందని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. సదస్సులో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాటల్లో అదే వ్యక్తమైంది. అవగాహన సదస్సు ద్వారా స్థానిక ప్రజల సమస్యలు విన్నామని, త్వరల్లో గ్రామాల్లో ఈ తరహా సమావేశాలు నిర్వహిస్తామంటూ చెప్పడం గమనార్హం. ఎయిర్‌పోర్టుతో తమకు ఏం వస్తాయో చెప్తే, వాటిని తామే గ్రామాల్లో చెప్తామంటూ పలువురు టిడిపి నాయకులు తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. ఇదే అదనుగా కొంతమంది టిడిపి నాయకులు ఏమాత్రం ధర పలకని బీడు భూములను ఎయిర్‌పోర్టుకు ఇచ్చి సొమ్ము చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. భూములకు ఎంత ధర ఇస్తారో చెప్పాలంటూ సదస్సులో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం వారి ఆలోచనలను తేటతెల్లం చేస్తోంది. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం తీసుకున్న భూమికి ఎంత రేటు ఇస్తారని, ఉద్యోగాలు, అమరావతిలో మాదిరిగా ప్లాట్లు మాదిరిగా ఏం ఇస్తారో చెప్తే గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు చెప్తామంటూ నిర్మాణ ప్రాంతంతో ఏమాత్రం సంబంధం లేని వజ్రపుకొత్తూరు టిడిపి మండల నాయకుడొకరు చెప్పడం సదస్సు ఉద్దేశాన్ని తేటతెల్లం చేస్తోంది.

మాటలతో మభ్యపెట్టిన రామ్మోహన్ నాయుడు

ప్రజలను ఒప్పించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన వాక్చాతుర్యాన్ని బాగా ఉపయోగించారు. కష్టాలు అప్పుడప్పుడూ వస్తూనే ఉంటాయని, కానీ ఎయిర్‌పోర్టు రాలేదని చెప్పుకొచ్చారు. దేశంలోని 543 మంది ఎంపీలూ ఎయిర్‌పోర్టులు కావాలని, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర నేతలు విశేషంగా కోరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. పలాసలో వద్దనుకుంటే బరంపురంలో ఎయిర్‌పోర్టు నిర్మించాలని తనను ఇప్పటికే ఒడిశా నేతలు సంప్రదిస్తున్నారని చెప్తూ, అదేదో అరుదైన అవకాశంగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు భూముల రేట్లు విపరీతంగా పెరుగుతాయంటూ కార్యకర్తలను ఆశల పల్లకిలో విహరింపజేశారు. హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన శంషాబాద్ ఎయిర్‌పోర్టును నమ్ముకుని ఐదు లక్షల మందికి ఉద్యోగాలు లభించాయంటూ, ఒక మారుమూల ప్రాంతంలో ప్రతిపాదించిన కార్గో ఎయిర్‌పోర్టుకు దాన్ని ముడిపెట్టి అరచేతిలో వైకుంఠం చూపించే ప్రయత్నం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రకటన తర్వాత ఆ ప్రాంత చుట్టుపక్కల భూముల రేట్లు 20 నుంచి 30 శాతం రెట్లు పెరిగాయని చెప్తూ ప్రలోభాలకు గురి చేసే పని మొదలుపెట్టేశారు.

ఎస్‌పి అదిరింపులు... బెదిరింపులు

ఎయిర్‌పోర్టుపై ప్రభుత్వం సామ దాన భేద దండోపాయాలను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నట్లుగా పలాస అవగాహన సదస్సు హాజరైన వారెవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి కూడా ప్రజాప్రతినిధుల తరహాలో మాట్లాడుతూనే బెదిరింపులకు దిగే పనిచేశారు. తమకూ భూమి ఉందని, ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం కావాలని అడిగితే ఇచ్చేశామంటూ చెప్పుకొచ్చారు. అభివృద్ధి కోసం త్యాగం చేయాల్సి ఉంటుందని చెప్తూ, రైతులు తమ భూములు ఇచ్చేయాలని పిలుపునిచ్చినట్లుగా ఉంది. ఎయిర్‌పోర్టును ఎవరైనా వ్యతిరేకిస్తే తమ స్టైల్‌లో యాక్షన్ ఉంటుందని హెచ్చరించడం రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఖరి ఎలా ఉంటుందో ఎస్‌పి మాటల్లోనే తెలుస్తోంది.

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు (ఫైల్)

చెత్తను సంపదగా మార్చాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

పరిశుభ్రతను ప్రజా జీవితంలో భాగం చేయాలని, చెత్తను సంపదగా మార్చే దిశగా ప్రజలు కృషి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. నగరంలోని అంబేద్కర్ కళావేదికలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిసెంబరు నాటికి జిల్లాలో 95 శాతం ఇంటింటికీ చెత్త సేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 623 బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం, తొమ్మిది మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలను వివరించారు. రాష్ట్రస్థాయిలో రెండు, జిల్లాస్థాయిలో 46 స్వచ్ఛ అవార్డులు జిల్లాకు దక్కడం గర్వకారణమని అభినందించారు. ప్రతి సచివాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి, పౌరుల నుంచి సేకరించిన కిలో చెత్తకు రూ.10 చెల్లిస్తామని తెలిపారు. ప్రజలు రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. వచ్చే అక్టోబరు రెండో తేదీ (గాంధీ జయంతి) నాటికి స్వచ్ఛ అవార్డుల్లో అన్ని శాఖలు పురోగతి సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక స్వచ్ఛ సేవకుడు తయారు కావాలన్నారు. ప్లాస్టిక్ మహమ్మారిపై యుద్ధం చేయాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలని పిలుపునిచ్చారు. అవార్డు గ్రహీతలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రజాప్రతినిధులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకున్న నేలబొంతు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల, శ్రీ గౌరీశంకర మహిళా సమాఖ్యను ప్రత్యేకంగా అభినందించారు. విజేతల నుంచి ఇతర విభాగాలు ప్రేరణ పొందాలని సూచించారు. అవార్డు పొందిన విభాగాలు ఈ సందర్భంగా ప్రాంగణంలో తమ విజయాలను తెలియజేస్తూ ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశాయి. అవార్డు సాధించిన వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, సిపిఒ ప్రసన్నలక్ష్మి, ఆర్‌డిఒ సాయి ప్రత్యూష, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, ఇప్పిలివీధి స్వచ్ఛ వారియర్ రత్నాల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

బాల సదనం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

అరసవల్లిలోని శిశు గృహం, బాల సదనాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు సోమవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అక్కడి మౌలిక సదుపాయాలను పరిశీలించి పిల్లల వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు, విద్యావకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆడపిల్లలపై మరింత శ్రద్ధ చూపాలని, పోషకాహారం అందించడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సిబ్బందికి అవసరమైన న్యాయపరమైన సలహాలు, మార్గదర్శకాలను తెలిపారు. ఆకస్మిక తనిఖీలు తరచూ నిర్వహించి, పిల్లల సంక్షేమంపై ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తామన్నారు.

శ్రీకాకుళం సిటీ : విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న విజయ ప్రతాప్‌రెడ్డి

ఆహార నాణ్యతలో రాజీ పడొద్దు

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - సోంపేట, కంచిలి, మందస, పలాస, కోటబొమ్మాళి, టెక్కలి

ఆహార నాణ్యతలో రాజీ పడకూడదని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన సమతులాహారం, ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమన్నారు. పాఠశాలలు, వసతిగృహాలు ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సోంపేట, కంచిలి, మందస, పలాస, కోటబొమ్మాళి, టెక్కలి మండలాల్లోని పలు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వసతిగృహాల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటకాల రుచి చూసి, మెనూ అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోర్టిఫైడ్ రైస్‌లో విద్యార్థులకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయని తెలిపారు. పాఠశాలల్లో సరుకుల నిల్వలు, వంట సామగ్రి, బిల్లుల చెల్లింపుల రికార్డులను పరిశీలించారు. ఆయాల వేతనాలు సకాలంలో చెల్లిస్తున్నారని అధికారులు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఉప్మా తినేందుకు విద్యార్థులు ఇష్టపడకపోతే... ఎగ్, టమోటా రైస్ వంటి రుచికరమైన వంటకాలను ఇవ్వాలని సూచించారు. కంచిలి మండలంలోని ఎంఎల్‌ఎస్ పాయింట్, బఫర్ గోదాములను తనిఖీ చేసి సరుకుల నిల్వలను పరిశీలించారు. వసతిగృహాల్లో విద్యార్థులతో మాట్లాడి కష్టపడి కాదు, ఇష్టపడి చదవాలని, ప్రతిఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. చిన్న లోపాలను సరిదిద్దాలని సూచించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, పోషణ రంగాల్లో నాణ్యతపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సుమోటోగా కేసులు నమోదు చేస్తామని వివరించారు. పర్యటనలో సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు డి.మధుసూదనరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల, పౌర సరఫరాల అధికారి గుంట సూర్యప్రకాష్, ఆహార భద్రత అధికారి జి.శ్రీరాములు, తహశీల్దార్ ఎన్.రమేష్ కుమార్, ఎంఇఒలు శివరాం ప్రసాద్, చిట్టిబాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఒపి కోసం పాట్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జిజిహెచ్)లో ఒపి కోసం రోగులు పాట్లు పడుతున్నారు. ఒపి నమోదు కోసం ముందు ఆధార్ కార్డుతో నమోదు చేయించుకోవడం, అక్కడ స్లిప్పు తీసుకుని మళ్లీ ఒపి కౌంటర్ వరుసలో నిల్చొని ఒపి షీట్ తీసుకోవడమే పెద్ద ప్రహసనంగా మారింది. ఒపి విభాగంలో వైద్యులకు చూపించాక, ఆరోగ్య పరీక్షలు చేయిస్తే అవి వచ్చేసరికి మధ్యాహ్నం 3.30 గంటల వరకు నిరీక్షించాల్సి వస్తోంది. ఈలోగా వైద్యులు లేకపోతే ఆ రిపోర్టులు చూపించేందుకు మరుసటి రోజు మళ్లీ రావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేలల్లో ఖర్చులు భరించలేని పేద ప్రజలు ప్రభుత్వాస్పత్రులు వస్తున్నారు. రోగుల ఒపి సామర్థ్యానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

జిజిహెచ్‌లో ఒపి కౌంటర్ వద్ద బారులు తీరిన రోగులు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వద్దని దళిత, ఆదివాసీ, బహుజన, మైనారిటీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వేదికకు జిల్లావ్యాప్తంగా పలు సమస్యలపై 104 అర్జీలు వచ్చాయి. గ్రీవెన్స్‌లో జెఎసి ప్రతినిధులు ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు, కంట వేణు, తైక్వాండో శ్రీనుతో కూడిన బృందం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. వైద్య కళాశాలలో ప్రభుత్వం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే వైద్యం, వైద్య విద్య పేద ప్రజలకు దూరమవుతుందన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వసతిగృహ భవనాలు శిథిలమయ్యామని, కొత్త భవనాలు నిర్మించాలని విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. 15 ఏళ్లుగా భవనాలు శిథిలమైనా ప్రభుత్వాల్లో స్పందన లేదన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు వసతిగృహం అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

పాలకొండ, రాజాం, పాతపట్నం నియోజకవర్గాలతో పాలకొండను జిల్లాగా ప్రకటించాలని పాలకొండ జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు తదితరులు వినతిపత్రం అందజేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి విభజించి అన్యాయం చేశారని తెలిపారు. పాలకొండ జిల్లా ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలుపుకొని ఉద్యమం చేస్తామన్నారు.

కలెక్టరేట్ సమీపంలో మహాత్మ జ్యోతిరావు పూలే పార్కు మరమ్మతులు చేపట్టాలని నగరానికి చెందిన అబ్దుల్లా బేగ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. పార్కు పక్కన డ్రైనేజీ పాడైందని, పార్క్ నిర్వహణ సక్రమంగా లేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.

శ్రీకాకుళం రూరల్ మండలం కనుగులపేటకు చెందిన సోనియా తన కుమారునికి పింఛన్ మంజూరు చేయాలని కోరారు. నాలుగేళ్ల కుమారునికి ఫిట్స్ కారణంగా ఎదుగుదల లేదని చెప్పారు. అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న తన కుమారునికి పింఛన్ మంజూరు చేయాలని కోరారు. గ్రీవెన్స్‌కు ఎక్కువగా భూ సమస్యలు, పింఛన్లు వంటి వాటిపై దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి వినతులు స్వీకరించారు.

'మీకోసం'కు 104 ఫిర్యాదులు

పాలస్తీనాపై మారణకాండ అన్యాయం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

పాలస్తీనాపై ఇజ్రాయల్ మారణకాండ అన్యాయమని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.గోవర్ధనరావు, పి.వెంకటరావు అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయల్ దాడులను నిరసిస్తూ నగరంలోని బిఎస్ఎన్ఎల్ సంచార భవన్ వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అండ చూసుకుని ఇజ్రాయల్ పాలస్తీనాపై చేస్తున్న దాడుల్లో ఇప్పటివరకు 66 వేల మంది వరకు అమాయక ప్రజలు మరణించారని తెలిపారు. ఇందులో చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు ఆస్పత్రులు, పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని చెప్పారు. ఈ దాడుల్లో దాదాపు లక్ష మందికి పైగా ప్రజలు క్షతగాత్రులయ్యారని తెలిపారు. ఆహారం దొరక్క వందలాది వందలాది చిన్నారులు, వృద్ధులు మృత్యువాత పడుతున్నారని చెప్పారు. ఇజ్రాయల్ నరమేధాన్ని అంతర్జాతీయ సమాజం, ఐక్యరాజ్య సమితి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ధర్నాలో బిఎస్ఎన్ఎల్ ఇయు నాయకులు లక్ష్మి, అరుణ, శారద, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో విద్యాభివృద్ధి

ఎమ్మెల్యే గౌతు శిరీష

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

ప్రజాశక్తి - పలాస

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో డివిజన్, నియోజకవర్గం విద్యాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కేంద్ర సిలబస్‌తో ఉన్నత విద్యను అభ్యసించడానికి మార్గం సులభతరం అవుతుందని అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యేను కలిశారు. కేంద్రీయ విద్యాలయం మంజూరుపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేల సంఖ్యలో కేంద్ర సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారని, దీంతో పాటుగా ఈ ప్రాంత విద్యార్థులు చదువుల కోసం విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి వంటి ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని అన్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పట్టుదలతో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయించారన్నారు. తాను అనేకమార్లు కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్తో మాట్లాడానని తెలిపారు. పలాసలో అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు కేంద్రీయ విద్యాలయం నిదర్శనమన్నారు. మాజీ సైనికోద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇళ్ల మన్మథరావు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం వల్ల ఉన్నత చదువులకు ఆస్కారం ఉంటుందని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత చదువుల వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. పలాస-కాశీబుగ్గ పట్టణాల్లో అమర జవానుల స్థూపాన్ని ఏర్పాటు చేయడానికి స్థలం మంజూరు చేయాలని కోరడంతో ఆమె హామీఇచ్చారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావుకూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఇప్పిలి తాతయ్య, సహాయ కార్యదర్శి బమ్మిడి బాబూరావు, కోశాధికారి ఉప్పాడ వెంకటరావు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరణ

నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వీకరించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు కావాలని అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వెంటనే తహశీల్దార్లు, ఎంపిడిఒ మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ స్థాయి అధికారులతో అభివృద్ధిపై సమీక్షించారు. యూరియా, డిఎపి సరఫరాపై నివేదిక ఇవ్వాలని కోరారు. తుపాను కారణంగా సంభవించిన పంట నష్టం వివరాలు, సాగు విస్తీర్ణం, ప్రస్తుత పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న రహదారులు పరిస్థితి శాఖాపరంగా తీసుకున్న చర్యలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా

8, 9న బహిరంగ సభలు

ప్రజాశక్తి - మందస

బలవంతపు భూసేకరణ ఆపాలని, కార్గో ఎయిర్‌పోర్టు, థర్మల్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేయాలని ఈనెల 8, 9న బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు, వెన్నెలవలస థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ దొర, ఎస్.సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. 8న మందస మండలం గంగువాడలో, 9న బూర్జ మండలం మసానపుట్టిలో ఉదయం పది గంటలకు నిర్వహించే బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలకు మాజీ మంత్రి, రైతుసంఘం నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఈనెల 8వ తేదీన నగరంలోని బాపూజీ కళామందిర్‌లో స్వయం సహాయ సంఘాల కుటుంబాల కోసం జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు పట్టణాభివృద్ధి సంస్థ (మెప్మా) పీడీ ఎస్.వెంకటరావు ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాలుగు జాబ్‌మేళాలు నిర్వహించి, 20 వేల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు https://job-mela.mepmaap.com వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీల నుంచి యువత జాబ్‌మేళాకు హాజరు కావాలని తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, టెక్కలి
I.A.120/2025 in O.S.4/2022

Between:
సంపతిరావు సంతోషమ్మ .....పిటిషనర్/వాది
And:-
బగాది జోగారావు వగైరాలు
......రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
R-13: బగాది లక్ష్మి, W/o లేటు జోగారావు, వయస్సు 60 సం॥లు, పోలవరం గ్రామం, టెక్కలిమండలం, శ్రీకాకుళం జిల్లా.
R-14: బగాది జయశ్రీ, D/o లేటు జోగారావు, వయస్సు 40 సం॥లు, —Rest do—
R-15: బగాది మురళి, S/o లేటు జోగారావు, వయస్సు 38 సం॥లు, —Rest do—
R-16: బగాది బాలు, S/o లేటు జోగారావు, వయస్సు 34 సం॥లు, —Rest do—

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది మరణించినందున, సదరు 1వ ప్రతివాది యొక్క వారసులును చేర్పించుటకు పిటిషన్ దాఖలు చేసియుండగా, సదరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R.13 to 16 హాజరు నిమిత్తం **తే.16-10-2025 దీన వాయిదా అయియున్నది.** సదరు వాయిదా తేదీన పై కోర్టులో **ఉదయం 10-30 గం॥లకు** స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు కావలియును, లేని యడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// By order of the Court //

తేది.06-10-2025
టెక్కలి

యస్.సూర్యరాజు
వాది తరఫు న్యాయవాది,
టెక్కలి.

ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

సమస్య వింటున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన 36 ఫిర్యాదులను జిల్లా ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరమే పరిష్కారం చేయాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వర్చువల్‌గా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్జీలు సమర్పించిన ప్రతి ఒక్కరితో ఎస్‌పి స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలు విని, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా సంప్రదించి, పరిష్కారం కోసం స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఫిర్యాదుదారులు అర్జీలపై తీసుకున్న చర్యలు నివేదిక రూపంలో నిర్ణీత కాలంలో జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేయాలని అధికారులను ఆదేశించారు. పౌర సంబ ంధాలు, కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలు, మోసపూరిత కేసులు ఇతర అంశాలపై ప్రజలు తమ వినతిపత్రాలను సమర్పించారు.

మాట్లాడుతున్న హెల్త్ కౌన్సిలర్ సూర్యప్రభ

మానసిక ఆరోగ్య వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుంచి 10 వరకు నిర్వహించనున్న 'మానసిక ఆరోగ్య వారోత్సవాలు' సోమవారం ఘనంగా ప్రారంభించారు. ప్రార్థన సమయంలో విద్యార్థులందరికీ మానసిక ఆరోగ్య ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ కె.ఎ.రాములు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.రవికుమార్, కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పంచాది సూర్యప్రభ, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గొంటి గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసికంగా స్తబ్ధత కోల్పోకుండా సమతుల్యంగా జీవించడం చాలా అవసరమని, చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, సమయపాలన, శారీరక వ్యాయామం మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. మానసికంగా బలంగా ఉన్న విద్యార్థులు ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోగలరన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పైడి రామస్వామి నాయుడు, ఉపాధ్యాయులు టిసి హెచ్ మనోహర్, బి.ఎ.శివరాజ్, కె.ఈశ్వరరావు, ఎం.వి.ఆర్ బట్లు, బి.శరత్ కుమారి, ఎస్.సులోచన రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి- పోలాకి

మండలంలో కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హోదాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి వారి చిన్న నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన నాటి గురువులను సన్మానించారు. వర్షం కురిస్తే విద్యార్థులు భోజనం చేయడానికి ఇబ్బంది పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు లక్ష్మణరావు, బాడాన రాజు ద్వారా తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తెలుసుకున్నారు. పెద్ద మనసుతో రూ.2 లక్షలు భారీ విరాళంతో తమ ఉదారత చాటుకున్నారు. ఈ మొత్తంతో అన్ని హంగులతో పాఠశాలలో భోజనశాల నిర్మిస్తామని ప్రకటించి బడి రుణం తీర్చుకున్నారు.

గండ్లను పూడ్చాలని వినతి

ప్రజాశక్తి- మందస

వినతిపత్రం అందజేస్తున్న కామేశ్వరరావు

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు సిరిపురానికి ఆనుకుని ఉన్న సునామిది రిజర్వాయరు గట్టు కోతకు గురైందని మహేంద్ర తనయా రైతు సంఘం మండల అధ్యక్షులు కామేశ్వరరావు అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ శ్రీకాంత్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని సోంపేట మండలం శాసనం వరకు విపరీతంగా పంట పొలాలపై నీరు ప్రవహించడంతో గెడ్డకు ఆనుకున్న పొలాలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. ఓ పక్క పొట్ట వచ్చే సందర్భం కావడంతో చేసేది ఏమీ లేక రైతులు మదన పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే స్పందించి గట్లను పూడ్చి వేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు సన్మానం

టెక్కలి : స్థానిక అమ్మఒడి పాఠశాల చైర్మన్ బరాటం శ్రీనివాసరావుకు ఏపి ప్రయివేటు స్కూళ్ల అసోసియేషన్ సత్కరించింది. విజయవాడలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎం.జనార్దనరావు, రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ ఎం.రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జోన్ అధ్యక్షుడు ఎ.గణపతి పాల్గొన్నారు. శ్రీనివాసరావుకు టెక్కలి ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ నిర్వాహకులు నౌపడ సింహాచలం, ప్రమోద్, మధులత, జగదీష్ అభినందించారు.

గ్రామసభల ద్వారానే అభివృద్ధి

ప్రజాశక్తి- లావేరు

గ్రామ సభల ద్వారా ప్రణాళికలు తయారీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎంఇఒ, తామాడ పంచాయతీ ప్రత్యేకాధికారి మజ్జి మురళీకృష్ణ అన్నారు. సోమవారం తామాడ సచివాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీతో గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకుని గ్రామస్తులందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్చించి అవసరమైన ప్రాణాళికలు తయారు చేశారు. ఈ సభలో మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనువాసరావు, కార్యదర్శి సుజాత, సచివాలయ సిబ్బంది, నీటిసంఘం అధ్యక్షుడు గొర్లె ఆదినారాయణ, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వరి చేనుకు తెగులు

తెగులు బారిన పడిన వరి చేను

నందిగాం : మండలంలోని పలు గ్రామాల్లో వరి చేనుకు తెగుళ్ల ఆశించాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని లక్కీదాసుపురం, వల్లభరాయుడు పాడు, వేణుగోపాల పురం, బైరిబడ్డపాడు తదితర గ్రామాల్లో వరి చేనుకు కుళ్ల తెగులు ఆశించింది. దీని నివారణకు హెక్సో కొనిజాల్ వంటి మందులను పిచికారీ చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా వరి చేను వారం రోజులుగా నీటిలో ఉండిపోవడంతో ఈ గుళ్ల తెగులు వ్యాపించిందని రైతులు పేర్కొన్నారు.

వానొచ్చింది.. నష్టం మిగిల్చింది

వర్షానికి నేలకొరిగిన వరిపంట

అన్నదాతకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. కష్టాలతోనే సాగుతూ జీవనం సాగిస్తున్నాడు. గతేడాది సాగునీరు అందక పంటలు నష్టపోయిన రైతులకు, ఈ ఏడాది భారీ వర్షాలు అన్నదాత నడ్డి విరిచింది. అన్నదాతను అప్పుల ఊబిలోకి నెట్టింది.

- కోలుకోని అన్నదాత
- ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి- బూర్జ

అల్పపీడనం, అకాలవర్షం మండల రైతుల జీవితాలను చిన్నాబిన్నం చేసింది. ఇంతవరకు సాగునీరు అందక, ఎరువులు దొరక్క నానా యాతన పడ్డ రైతన్నలు ప్రస్తుతం వచ్చిన అకాల వర్షానికి పంట ముంపునకు గురికావడంతో అన్నదాత లబోదిబోమంటున్నాడు. మూడు రోజులు కురిసిన భారీ వర్షాలకు మండలంలోని

బురద పట్టిన వరిచేను చూపిస్తున్న రైతు

రైతులు నట్టేట మునిగారు. అల్లిన, నీలాపురం, పెద్దపేట, గిరడపేట, పనుకుపర్త, జి.వి.పురం గ్రామాలకు సంబంధించి పొలాలు పూర్తిగా ముంపునకు గురికావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అల్లిన నుంచి నాగావళి నదీనీరు ఆయా ప్రాంతాల్లో ఉన్న పొలాల మీదుగా నారాయణ పురం ఆనకట్టకు చేరుకునేది. అయితే ఇటీవల కాలంలో మదనాపురం నుంచి అల్లినకు రహదారి వేయడంతో నది నుంచి వచ్చిన నీరు కిందకు వెళ్లకుండా పొలాల్లో ఉండిపోవడంతో మొత్తం పంట పొలాలు నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బురదతో నిండిన వరి

మూడు రోజులు కురిసిన వర్షాలకు నది నుంచి వచ్చిన బురద వరిచేనుకు అంటుకోవడంతో పొట్టదశలో ఉన్న వరిచేను పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉందని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి రాత్రి, పగలు ఇంటిళ్ల పాది కష్టపడి పండించామని, అయితే అకాల వర్షం తమను నిండా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నది నుంచి వచ్చిన నీరు కిందకు పోకపోవడం వలన ఈ సమస్య తలెత్తిందని రైతులు విమర్శి స్తున్నారు. సుమారు ఈ గ్రామాల నుంచి 350 ఎకరాలకుపైగా పంటలు నష్టపోయామని రైతులు వాపోయారు. అయితే పొలాల్లో నీరు వెళ్లిపోతే పంటకు నష్టం ఉండదని వ్యవసాయ శాఖ అధికా రులు చెబుతున్నప్పటికీ అందులో నిజం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం వరిచేను పొట్ట దశలో ఉన్నాయని, అప్పులు చేసి ఎరువులను, వ్యవసాయ పనులను చేపట్టిన తమకు ప్రస్తుతం అప్పులే మిగిలాయని, మరి కొద్ది రోజులు చూసి వరి చేనును కోసి పడేస్తామని వాపోయారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

వర్షం కారణంగా చేతికి అందివస్తున్న పంట పాడై నష్టపోయి అప్పుల పాలయ్యాం. ప్రభుత్వం పరిశీలన జరిపి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

బిల్లులు చెల్లించి ఆదుకోండి

అకాల వర్షం కారణంగా వరి పంట ముంపు నకు గురైంది. ప్రస్తుతం ఒక గింజ కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ ఏడాది అప్పులే మిగిలాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

- పతివాడ భాస్కరరావు, రైతు, అల్లిన

అంతా నష్టమే మిగిలింది

నది నుంచి వచ్చిన నీరు పొలాల్లో నిల్వ ఉండి పోవడంతో పంటలు పూర్తిగా పోయాయి. అధికా రులు పరిస్థితులను పరిశీలన జరిపి రైతులకు న్యాయం చేయాలి.

- దాసిరెడ్డి లక్ష్మీనారాయణ, రైతు, అల్లిన

'ఐతమ్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ సంస్థ సోమవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించిందని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు తెలిపారు. వీరికి రూ.4.25 లక్షలు ప్రథమ వార్షిక వేతన పొందుతారని అన్నారు. ప్రస్తుత సాంకేతిక పోటీల మధ్య ఐతమ్ విద్యార్థులు మంచి స్థాయిలో స్థిరపడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ వై.రమేష్, డీన్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఎం.సంతోష్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం తదితరులు

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- లావేరు

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను సోమవారం మండలం బుడుమూరు ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రువ్వ పూర్ణచంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు. జీవ శాస్త్ర ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పూజారి గోవిందరావు మాట్లాడుతూ 8, 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులందరూ పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18న నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె.ప్రసాద్, కె.వెంకటరావు, పి.తమ్మినాయుడు, కె. చిన పెంటయ్య, ఎస్.రమేష్ బాబు, ఎల్.రమణమ్మ పాల్గొన్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

టెక్కలి : విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలని ఎన్‌సిసి ఆర్మీ యూనిట్ అధికారి రవికృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్‌సిసి ఆర్మీ యూనిట్‌ను సోమ వారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొదటి విడతగా బాలికలను ఎంపిక చేశారు. ఎంపికైన యూనిట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యంతో పాటు దేశ సేవపై అంకితభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపికైన టీమ్‌ని అభినంది ంచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.నాగ భూషణం, పీడీ కె.కె.రామిరెడ్డి, జగ్గమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యుల నిరసన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

న్యాయం కోసం పోరాటంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సివిల్ అసిస్టెంట్ సర్జన్లు మూడో రోజు విజయవాడలో నిరసన కొనసాగించారు. చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం రిలే నిరాహార దీక్ష ద్వారా నిరసన తెలియజేశారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసన కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో ఈ నిరసనలు కొనసాగిస్తున్నారు.

గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక శాంతినికేతన విద్యా సంస్థలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పట్టణ ఎస్ఐ ముకుందరావు సోమవారం అవగాహన కల్పించారు. విద్యా సంస్థలు చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యాన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లల కిడ్నాప్, వారిపై వేధింపులు, లైంగిక వేధింపులు జరుగుతున్న కేసులను మనం ఎప్పటికప్పుడు చూస్తునే ఉన్నామని అన్నారు. అందుకు తమ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శాంతి పాత్రో పాల్గొన్నారు.

కొత్తపల్లి విద్యార్థుల ప్రతిభ

మందస: దసరా సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన క్విజ్, ప్రతిభా పరీక్షల్లో కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రధానోపాధ్యాయుడు కూన వేణుగోపాలరావు ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో సోమవారం అభినందించారు. రంగోయిలో నిర్వహించిన జిల్లాస్థాయి గ్రూప్ టాలెంట్ టెస్టులో 4వ స్థానంలో నిలిచి షీల్డ్, రూ.500 నగదు, ఇసుకలపాలెంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి షీల్డ్, రూ.4001 నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విజేతల్లో పి.కీర్తన, జీవన్ సింగ్ ఠాకూర్, గౌతమ్ సింగ్ ఠాకూర్, ఎన్.భార్గవి, కె.జ్ఞానేశ్వరి, కె.శ్రీజ, బి.సుస్మిత ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, జి.భీమారావు, జి.జానకమ్మ, ఎం.లక్ష్మణరావు, ఎ.అప్పారావు, బి.పాపమ్మ, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి.రమేష్, ఎస్.హారిక పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న విప్ అశోక్

యూరియా సరఫరా వేగవంతం

ప్రభుత్వ విప్ అశోక్

ప్రజాశక్తి- కవిటి

రైతులకు పూర్తిస్థాయిలో యూరియా పంపిణీ చేయాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సూచించారు. మండలంలోని రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టి.భవానీశంకరరావు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల వరి సాగుకు అవసరమైన 2,400 టన్నుల యూరియాలో ఇప్పటివరకు 1,800 టన్నులు రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు. మిగిలిన 600 టన్నుల సరఫరా కోసం జిల్లా ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. దీనిపై విప్ స్పందిస్తూ వెంటనే అధికారులతో మాట్లాడి రానున్న నాలుగు రోజుల్లో అవసరమైన ఎరువులు రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి పంట నమోదు ప్రస్తుతం 55 శాతం పూర్తయిందని, ఈ నెల 25 వరకు గడువు ఉందని అధికారులు వివరించారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో గడువు లోపే పనులు పూర్తి చేయాలని విప్ ఆదేశించారు. ఇటీవల బహుదా, మహేంద్ర తనయా నదులకు వచ్చిన వరదల వల్ల ముంపు ప్రభావం ఎదుర్కొన్న గ్రామాల్లో ఇప్పుడు నీరు పూర్తిగా తగ్గిందని, రైతులకు సస్యరక్షణ సూచనలు, ఎరువుల వాడకంపై అధికారులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని ఎడిఎ చెప్పారు. చివరిగా రైతులకు ఎరువుల సరఫరా, పంట నమోదు, సస్యరక్షణ, భవిష్యత్‌లో ధాన్యం సేకరణ వంటి అంశాల్లో నాణ్యమైన సేవలతో వ్యవసాయశాఖ అధికారులు పనిచేయాలని విప్ స్పష్టం చేశారు. సమీక్షలో నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కార్లెమ్మ పంచాయతీ నేతాజీనగర్ కాలనీకి చెందిన పతివాడ లక్ష్మీకాంతం, పత్రి మహేశ్వరరావులు అనారోగ్యానికి గురయ్యారు. సిఎం సహాయ నిధికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సహకారంతో దరఖాస్తు చేసుకున్నారు. లక్ష్మీకాంతంకు రూ.2.50 లక్షలు, మహేశ్వరరావుకు రూ.1.50 లక్షలు నిధులు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను ఎమ్మెల్యే సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మాతల గాంధీ, సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్‌నాయుడు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శులు చోడవరపు రాము, ముగితి కృష్ణారావు, మండల కార్యదర్శి ఎద్దు కృష్ణప్రసాద్, మడపాన రాజారావు పాల్గొన్నారు.

ఆమదాలవలస: మండలంలోని సైలాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరిపేటకు చెందిన డోల గోపాలరావుకు సిఎం సహాయనిధి నుంచి ముంజరైన చెక్కును మాజీ ఎంపిపి కూన ప్రమీల అందజేశారు. కుమ్మరిపేటలో అనారోగ్యంతో

కొత్తూరు : చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

బాధపడుతున్న గోపాలరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోపాలరావు గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే రవికుమార్ ద్వారా గోపాలరావు కుటుంబం ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం మంజూరైందని తెలిపారు. గ్రామ టిడిపి నాయకుల సమక్షంలో చెక్కును గోపాలరావుకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : శిబిరాన్ని ప్రారంభిస్తున్న విప్ అశోక్

వైద్య శిబిరాలకు స్పందన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో కేశుపురానికి నూతన సచివాలయం ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య, రక్తదాన, నేత్ర శిబిరాలను ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ప్రారంభించారు. ఐటిడిపి మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సోంపేట మండలం ఆరోగ్య వరం నేత్రాస్పత్రి, ఉద్దానం బ్లడ్ బ్యాంక్, శ్రీకాకుళం మెడికవర్ సౌజన్యంతో నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ బ్లడ్ క్యాంప్‌లో 32 మంది రక్తదానం చేశారు. 52 మందికి నేత్రాలను పరీక్షించారు. అందులో 15 మందికి కంటి అద్దాలు అందజేయనున్నారు. నేత్ర ఆపరేషన్‌కు 12 మందిని ఎంపిక చేశారు. 200 వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు లోపింటి పద్మనాభం, మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, సహదేవ్, కామేశ్వరరావు, హరికృష్ణ, బి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని ఉయ్యాలపేటలో నందిగామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బావుల్లో క్లోరినేషన్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామమంతా మూడు రోజులపాటు జలదిగ్బంధంలో ఉండిపోవడంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్.వి.జయభారతి, ఎఎన్‌ఎం వెంకటపద్మ, టిడిపి నాయకులు పి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తగ్గిన ధరలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

జిఎస్‌టి 2.0లో భాగంగా తగ్గిన వస్తు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. సోమవారం పట్టణంలోని సెలూన్ షాపులను సందర్శించి సెలూన్ రంగానికి ప్రభుత్వం తగ్గించిన పన్ను రేట్లు వలన వ్యాపారులకు కలిగిన లాభాలను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న వ్యాపారులపై భారం తగ్గించడమే లక్ష్యంగా జిఎస్‌టి 2.0 లో సవరణలు చేసిందన్నారు. ప్రతి రంగం కూడా జిఎస్‌టి తగ్గింపు సేవలను సద్వినియోగం చేసుకొని నిబంధనల మేరకు వ్యాపారం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ జామి శ్రీనివాసరావు, రవి, సీనియర్ క్లర్క్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు, సచివాలయ అడ్మిన్ హనుమంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రవికుమార్ జిఎస్‌టి సేవలపై అవగాహన కల్పించారు. కుటీర, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు మనుగడ పురోగతి చెందుతాయని తెలియచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు తేజేశ్వరరావు, త్రినాథరావు, ఉమామహేశ్వర్, బోగేశ్వరరావు పాల్గొన్నారు.

అలాగే నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల జిఎస్‌టి తగ్గింపుల వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మల్లేశు,సింహంభట్ల నాగకుమారి, శివరాం ప్రసాద్, వేణుగోపాలరావు, విశ్వప్రసాద్ సోమశేఖర్, శాంతారావు, ఆనందరావు లక్ష్మీనారాయణ, హరిప్రసాద్, దుగ్గివలస రాంప్రసాద్, రవి, సురేష్, ఈశ్వరరావు, స్వర్ణలత, పావని, ఆరాధన పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : నగరంపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిఎస్‌టి తగ్గింపు ధరలపై అవగాహన కల్పించారు. దీనిపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు, పిఎంసి చైర్మన్ బి.లక్ష్మీపతి, ఉపాధ్యాయులు

అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ త్రినాథ్

కె.రమణ, టి.ఎర్రన్న, పి.సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాస రావు, సిహెచ్.ఉమారావు, వై.కాళిదాస్, ఎం.అప్పలస్వామి, ఆర్.ఇంద్రసేనరావు, ఎన్.గౌరునాయుడు, జి.విశ్వనాథం, సుజాత పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : జిఎస్‌టి తగ్గింపుపై ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి ఆధ్వర్యాన అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పలు నినాదాలతో కూడిన ప్లకార్డులను చేతబట్టి మెయిన్ రోడ్డు, బస్టాండ్, రైలేస్టేషన్ అలా ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ఎజిఎం డి.సుధాకర్, ఎన్ఎస్ఎస్ పిఒ ఎస్.రజనీకుమారి, అధ్యాపకులు ఎన్.బాపూజీ, ఆర్.యుగంధరచౌదరి, పి.ప్రసాదరావు, జగదీష్, వై.జనార్ధనరావు, శాంతిశ్రీ, సునీత, బి.లత పాల్గొన్నారు.

జిఎస్‌టి బోర్డులు తప్పనిసరి

కవిటి: వినియోగదారుల సౌకర్యార్థం ప్రతిషాపులోనూ జిఎస్‌టి బోర్డు తప్పనిసరిగా ఉండాలని ఎంపిడిఒ త్రినాథ్ సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులు, మార్టులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన జిఎస్‌టి ఫలాలు ప్రతి వ్యక్తికీ చేరాలని, ప్రజలూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులతో మాట్లాడి జిఎస్‌టిపై అవగాహన కలిగించారు. ఎఒ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

పలాస : మండలంలోని రంగోయి గేటుకు సమీపంలో జీడి తోటల్లో కొండ కూరమ్మ (25) అనే వివాహిత సోమవారం జీడి చెట్టుకు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఈమెకు భర్త చంద్రశేఖర్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మందస మండలం మఖరజోల పంచాయతీ అల్లిమెరకకు చెందిన ఈమె భర్త విదేశాల్లో ఉపాధి పనులకు చేసుకుంటున్నాడు. గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతుంది. ఎన్ని మందులు వాడిని నయం కాకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేసుకున్నారు. ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ వి.గిరి సమక్షంలో శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎఎస్ఐ గణపతిరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

చంటి (ఫైల్)

మెళియాపుట్టి : మండలంలోని గంగరాజ పురానికి చెందిన గూడపు చంటి (30) సోమవారం విద్యుదా ఘాతంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంటిపై చెట్టు కొమ్మ లను తొలగిస్తున్నారు. ఆ పైన ఉన్న విద్యుత్ వైర్లకు తాకడంతో షాక్‌కు ఘటనాస్థలంలోనే మృతి చెందారు. చంటి తల్లిదండ్రులు కొంతకాలం క్రితమే మృతి చెందారు. మృతుడికి అన్నయ్య దామోదర్, అక్క దమయంతి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు అక్క ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.రమేష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీమా చెక్కును అందజేస్తున్న విప్ అశోక్

బీమా చెక్కు అందజేత

సోంపేట : మండలంలోని మామిడిపల్లి పంచాయతీకి చెందిన దున్న తులసి ఇటీవల పాము కాటుతో మృతి చెందింది. ఈ మేరకు విశాఖ గ్రామీణ బ్యాంకు సిబ్బంది రూ.22 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్‌ను ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సోమవారం నామినిలు దున్న వందన, దున్న ఝాన్సీకి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీమా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి.శేషగిరి, ఎస్ఎం భాస్కరప్రసాద్, డిఒ ఎఫ్ఐసి గుప్తా, రామారావు, నాబార్డు బిడిఎం రమేష్ కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

అభినందిస్తున్న హెచ్‌ఎం నందేశ్వరరావు

శ్రీకాకుళంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సిద్ధిపాలెం కుమారస్వామి హైజంప్, వంద మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు సిహెచ్.నందేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈయన రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపిక అవడంపై ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఎపిఒ చినబాబు, డిడి అన్న దొర, డిప్యూటీ ఇఒ గున్న రామ్మోహన్, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి జాకబ్ దయానందం, టెక్కలి ప్రభుత్వ గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాల సిబ్బంది అభినందించారు.

వృథాగా పోతున్న తాగునీరు

తాగునీరు వృథా

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలిలోని అంబేద్కర్ కూడలి నుంచి రైల్వే స్టేషన్ రోడ్‌లో పైపులైన్ పగిలిపోయి తాగునీరు వృథాగా పోతుంది. ప్రజల దాహం తీర్చాల్సిన తాగునీరు నేలపాలై నిత్యం పారుతుంది, సంబంధిత పంచాయతీ అధికారులకు స్థానికులు మొరపెట్టుకున్నారు. అయినా స్పందించే అధికారులు కరువయ్యారు. ఎలాంటి స్పందన లేక నిత్యం నీళ్లు కలుషిత కాలువల్లో కలిసిపోతున్నాయి. తాగునీరు అందించేందుకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నానే ఉన్నాయి. కానీ, టెక్కలిలో మాత్రం ఎక్కడికక్కడ లీకులై తాగునీరు వృథాగా పోతుంది. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి పైపులైను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా గౌరీ దేవి మహోత్సవాలు

పొందూరు: మండలం రాపాకలో గౌరీ నందేశ్వర్ల నవరాత్రి మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరుల విగ్రహాలను మేళతాళాలతో ఇంటింటా ఊరేగిస్తూ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లావేరు: మండలంలోని తామాడలో గౌరీపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. గౌరమ్మ, నందన్న విగ్రహాలను గ్రామపురవీధుల్లో ఊరేగించారు. కామేశ్వరశర్మ నేతృత్వంలో పూజలు నిర్వహించారు.

ఆమదాలవలస: మండలంలోని కణుగుల వలస, కోర్లకోట, పొన్నాంపేట, రామచంద్ర పురం, పట్టణంలోని పాతినవారివీధి, మెట్టక్కి వలస తదితర ప్రాంతాల్లో గౌరీదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.

పొందూరు : నందీశ్వరుల విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు